క్లుప్తంగా

స్వచ్ఛ రథాలను వినియోగించుకోవాలి

గురజాల రూరల్: గ్రామ పంచాయతీల్లో అందచేసిన స్వచ్ఛ రథాలను వినియోగించి గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేకరించాలని ఈవోపీఆర్డీ సుబ్బారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనర్ సీహెచ్ బొల్లయ్య మాట్లాడుతూ గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేరుచేసి సేకరించాలని, తద్వారా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చుకోవచ్చన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వీఏవోలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, పంచాయతీ సర్పంచ్‌లు, తదితరులున్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, న్యాయమూర్తి టి.ప్రవళిక



పిడుగురాళ్ల: చట్టాలపై ప్రజలకు అవగాహన ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, న్యాయమూర్తి టి.ప్రవళిక పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పిడుగురాళ్ల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... జాతీయ జెండాను ఎప్పుడూ ఒక వస్తువుగా కాకుండా గౌరవంతో చూడాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని, సరైన ప్రణాళికతో లక్ష్య సాధనతో విద్యార్థులు విజయపథంలో దూసుకుపోవాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమయానికి వృథా చేయకుండా భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.కుమారస్వామి, న్యాయవాదులు జి.రమేష్, ప్రశాంత్ కుమార్ నాయక్, పారా లీగల్ వలంటీర్లు పి.నవ్య, పి.నాగార్జున, పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు తేదీలు ఖరారు



యడ్లపాడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నరసరావుపేట డివిజన్‌స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు అధికారులు తేదీ ఖరారు చేశారు. మండలంలోని సొలస గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానం వీటిని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈనెల 8వ తేదీన మండలస్థాయి క్రీడా పోటీలను ఇదే హైస్కూల్ ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో డివిజన్‌స్థాయి పోటీలకు కూడా ఇక్కడే నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. డివిజన్‌స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు ఈనెల 22వ తేదీన (బుధవారం) ఉదయం 10 గంటలకు సొలస జెడ్పీహైస్కూల్ మైదానంలో ప్రారంభం అవుతాయని తెలిపారు. పాఠశాల విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడం లక్ష్యంగా అండర్-14, అండర్-17 విభాగాలల్లో బాలబాలికలకు వేర్వేరుగా ఈ పోటీలు, ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు రాజకీయ, విద్యాశాఖ ప్రముఖులు హాజరు కానున్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ, డీవైఈవో షేక్ మాహబూబ్‌సుభాని, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శులు పద్మావతి, సురేష్ పాల్గొననున్నారు. అలాగే యడ్లపాడు ఎంఈవో-1, 2 ఎం నాగరత్నం, ఎం.అరుణకుమారి, క్లస్టర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కేవీ రామిరెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు రానున్నట్లు వెల్లడించారు.

మంచినీటి పథకాల నిర్వహణలో శ్రద్ధ చూపాలి

నాదెండ్ల: గ్రామల్లో రక్షిత మంచినీటి పథకాల నిర్వహణకు నిధులు కొరత లేకుండా ముందుగానే ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య వాడి-వేడి చర్చలు జరిగాయి. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కుమార్‌రాజు మాట్లాడుతుండగా గ్రామాల్లో పథకాలు నిర్వహణ నిలిచిపోయిందని నిధులు కావాలంటే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తేవడానికి కృషి చేస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ యాదవ్ నిలదీశారు. నిధుల కొరత పేరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దన్నారు. అనంతరం ఎంపీపీ మేడం జయరామిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.

పేదలకు వైద్యవిద్య అందకుండా కుట్ర

- పలు గ్రామాలు, పట్టణాల్లో కోటి సంతకాల సేకరణ
- స్వచ్ఛందంగా ముందుకొస్తున్న ప్రజలు



దాచేపల్లి మండలం శ్రీనగర్‌లో కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నేతలు

దాచేపల్లి: ప్రజల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి పర్యవేక్షణలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై మండలంలోని శ్రీనగర్, రామాపురం గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలను శనివారం చేపట్టారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు సంతకాలు చేసి రచ్చబండలో ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. పేదలకు మెరుగైన వైద్యం అందించటంతో పాటుగా నిరుపేద విద్యార్థులకు వైద్యవిద్యను అందించేందుకు గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్మించారని, ఈ కళాశాలలు నిర్మాణాలు దాదాపుగా పూర్తికావచ్చాయని ప్రకాష్‌రెడ్డి చెప్పారు. ప్రభుత్వమే బాధ్యతాయుతంగా నడపాల్సిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసి ప్రజలకు వైద్యం అందకుండా చేస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూసం నాగిరెడ్డి, ఎంపీటీసీలు ఆకూరి కాశీరెడ్డి, ఆకూరి వెంకటరెడ్డి, ఎంపీపీ కందుల జాను, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ, అధికార ప్రతినిధి షేక్ జాకీర్ హుస్సేన్, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్ రెడ్డి, కర్నాటి సైదారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకూరి వీరారెడ్డి, నాయకులు సైదయ్య, కుంపటి చింతయ్య, పరిమి బాబు, వేముల గురవారెడ్డి, వీర్ల రామయ్య, వీర్ల సైదులు, వణుకూరి శంకర్‌రెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాటుపల్లి రాజేష్, వంగా పద్మావతి, వల్లభపురం సుమతీ, కుంచం గంగయ్య, షేక్ నాగుల్‌మీరా, బొగరి సైదులు, కేశావత్ సుఖ్యానాయక్, భూక్యా బాలాజీనాయక్, ముక్కు రవి, బొంతు మల్లారెడ్డి, సిద్ధారపు హనిమిరెడ్డి, ఓర్సు నాగేశ్వరరావు, ఈర్ల కాశయ్య, చింతా రామారాజు, నడకుదిటి నాగరాజు, గుంటక లింగారెడ్డి, బొంతు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో...

విజయపురిసౌత్: ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేలా కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నిందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. శనివారం పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపు మేరకు మాచర్ల మండలంలోని వీరాంజనేయ పురం, చెంచుకాలనీ, బోధనంపాడు గ్రామాలలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆయా గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి కోటి సంతకాల సేకరణ చేపట్టారు. వీరాంజనేయ పురం గ్రామంలో మాజీ సర్పంచ్ జూకూరి వెంకట్రామయ్య, షేక్ కాశయ్య, ఆమనగంటి వెంకటరెడ్డి, షేక్ మౌలాలి, కొర్ర సీతారాములునాయక్, చెంచుకాలనీలో శీలం వెంకటేశ్వర్లు, సావిటి పెద్ద అంజయ్య, సావిటి వెంకటేశ్వర్లు, శీలం దుర్గాప్రసాద్, శీలం బయ్యన్న గంగవరపు కోటేశ్వరావు, బోధనంపాడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ బద్దెల శ్రీను, గోగిరెడ్డి రామాంజనేయరెడ్డి, పొట్టిపోగు యోహాను, కటికల తిమ్మయ్య, తీగల బిక్షం, కటికల ఏసు, పొట్టిపోగు యాకోబు, పెరుమాళ్ళ రమేష్, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్యం దూరం..

మాచర్ల రూరల్: మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయకూడదనే ఉద్దేశ్యంతోనే తన పార్టీ అనుచరులకు లబ్ధి చేకూర్చే ఉద్దేశ్యంతో చంద్రబాబు ప్రైవేటీకరణ విధానాన్ని తీసుకొచ్చాడని వైఎస్సార్ సీపీ నాయకులు తెలి పారు. శనివారం మండలంలోని కొప్పునూరు, భైరవునిపాడు గ్రామాలలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాలు జరిగాయి. సర్పంచ్ నోముల కృష్ణ, ఉప సర్పంచ్ కొప్పుల శ్రీనివాసరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కాసు అక్కిరెడ్డి, బుద్ధారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు బోయ వీరారెడ్డి, పార్టీ నాయకులు జింకల వెంకటేశ్వర్లు యాదవ్, పందరబోయిన కొండ, బోయ మాధవరెడ్డి, బోయ రామకృష్ణారెడ్డి, పందరబోయి బచ్చయ్య, గోగిరెడ్డి నారపరెడ్డి, జానపాటి రామకృష్ణ, ఆలేటి సాగర్‌బాబు, దానియేలు, పిఎస్ దానం తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం



రెంటాలలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ

రెంటచింతల: కూటమి ప్రభుత్వం వైద్యకళాశాలలను ప్రైవేటీకరించడం దుర్మార్గమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రెంటాల గ్రామంలో అయన మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించి సంతకాలు సేకరించి మాట్లాడారు. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి రానున్న రోజులలో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలం రూ ఎదురుచుస్తూన్నారన్నారు. రెంటచింతల ఆరోగ్యపురం కాలనీలో ఎంపీటీసీ గాలి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. పార్టీ రాష్ట్ర యువజన నాయకులు నవులూరి చెన్నారెడ్డి, ఇగుటూరి శ్రీనివాసరెడ్డి, పేర్ల ముత్తయ్య, పాతపాటి పిచ్చిరెడ్డి, యాంపాటి ప్రతాప్‌రెడ్డి, పేరం లక్ష్మారెడ్డి, పులి కోటిరెడ్డి, దొరెడ్ల సుధాకర్, ఎస్.శివారెడ్డి, చింతా శివారెడ్డి, గాలి లక్ష్మారెడ్డి, ఆదూరి సాగర్‌రెడ్డి, పిన్నెబోయిన శ్రీను, గొల్లపల్లి తిరుపతి రావు, పూజల శ్రీకాంత్, ఆదేపు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ



పిడుగురాళ్ల: పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ సభ్యులు మాట్లాడుతూ... సెప్టెంబర్‌లో శంకర కంటి ఆసుపత్రివారిచే శిబిరం నిర్వహించామని, అందులో 150 మందికి శుక్లాల ఆపరేషన్‌లు అవసరమని గుర్తించి, చేయించటం జరిగిందని, దానిలో భాగంగా వారికి మళ్లీ పరీక్షలు నిర్వహించి శనివారం కళ్లజోళ్లు పంపిణీ చేశామని తెలిపారు. ప్రెసిడెంట్ కోట రమేష్, సెక్రటరీ పచ్చిపులుసు పాపయ్య గుప్తా, ట్రెజరర్ ఊటుకూరి గురునాథం, కొత్త రవి, నీరుమళ్ల రాజేష్, కాకుమాను శ్రీను, గర్రె సుబ్రహ్మణ్యం, మాచర్ల శ్రీనివాస్, ముత్తారెడ్డి, గొంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించండి

నాదెండ్ల: కరోనా సమయంలో తమకు రావాల్సిన వేతన బకాయిలు ఇప్పించాలని నాదెండ్ల మండల తహసీల్దార్ కుటుంబరావును రెవెన్యూ సహాయకులు కోరారు. శనివారం నూతనంగా విధులు చేపట్టిన కుటుంబరావును మర్యాద పూర్వకంగా కలిశారు. దీనిపై స్పందించిన కుటుంబరావు జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా లేఖరాసి వేతన బకాయిలు వచ్చేలా చేస్తానని చెప్పారు.

జేఎన్‌టీయూలో ఇంటరాక్షన్ డే వేడుకలు

నరసరావుపేట రూరల్: జేఎన్‌టీయూ నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటరాక్షన్ డే వేడుకలు 2కే25ను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.ఎస్.కిషోర్‌బాబులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ కోసం శ్రమించాలన్నారు. సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకుని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. నూతనంగా మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ రెండవ సంవత్సరం విద్యార్థులు కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆట, పాటలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శారీరక విద్య విభాగాధిపతి డాక్టర్ జీపీ రాజు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతో ఉజ్వల భవిష్యత్తు



మాట్లాడుతున్న అతిథులు, రోటరీ క్లబ్ సభ్యులు

మాచర్ల: ఆరోగ్యమే మహాభాగ్యమని మండల విద్యా శాఖ అధికారి అల్లి సురేష్ అన్నారు. మండాది రోడ్డు గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో 'ఆరోగ్య సమస్యలు వాటి సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అనే అంశంపై రోటరీ జిల్లా 3150 డైరెక్టర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య అధ్యక్షతన ప్రత్యేక అవగాహన సదస్సు, వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ అల్లి సురేష్ పాల్గొన్నారు. చదువు ఆనందాన్ని, ఉజ్వల భవిష్యత్తునిస్తుందన్నారు. గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గోల్డ్ దివాకర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే మంచి మార్గాలను ఎంచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను సమకూరుస్తూ, పాఠశాల అభ్యున్నతికి సహకరిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారికి కళాశాల ప్రిన్సిపాల్ కవిత అభినందనలు తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆప్తమాలజీ నిపుణురాలు డాక్టర్ లావణ్య, గైనిక్ నిపుణురాలు డాక్టర్ ఎం.మరియా సాగర్ రాణి, ఈఎన్‌టీ నిపుణురాలు ఎం.రేవతి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మంద వంశీ, చిన్నపిల్లల డాక్టర్ మూడవత్ దశరథ్ చౌహాన్, దంత వైద్యులు కొండవీటి లలిత్ కిరణ్, ప్రత్యేక విభాగాల అధిపతి డాక్టర్ కొండవీటి రామకోటయ్యలు విద్యార్థులు వైద్య పరీక్ష చేశారు. సుమారు రూ. 40వేల విలువ చేసే మందులను ఉచితంగా అందించారు. రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షుడు తుమ్మల సత్యప్రసాద్, సెక్రటరీ ఆలేటి కోటేశ్వరరావు, సీనియర్ రొటేరియన్ సభ్యులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్‌పై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏపీ ట్రాన్స్‌కో ఏఈ మస్తాన్‌వలి

రెంటచింతల: సౌర విద్యుత్‌ను అందరికీ చేరువ చేసి సుస్థిర ప్రగతి సాధించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పీఎం సూర్యఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ట్రాన్స్‌కో ఏఈ షేక్ మస్తాన్‌వలి కోరారు. శనివారం ఆయన స్థానిక విద్యుత్ సిబ్బందితో కలిసి గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించి పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక్కసారి పెట్టుబడితో 25 ఏళ్లపాటు ఇంటికి ఉచిత విద్యుత్ పొందవచ్చన్నారు. అదనపు విద్యుత్‌ను విద్యుత్ సంస్థకు అమ్మి ఆదాయం పొందవచ్చని వెల్లడించారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకుని కార్బన్ ఉద్గారాలను తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని దీంతో పాటు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించవచ్చన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను వినియోగించుకుంటున్న ఎస్సీ, ఎస్టీలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా కేంద్ర ప్రభుత్వం సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. ఆసక్తి ఉన్నవారు స్థానిక విద్యుత్ శాఖ సిబ్బందిని కలిసి సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.


గురజాల: సోలార్ వాడకంపై ఏపీసీపీడీసీఎల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం నుంచి బ్రహ్మనాయుడు విగ్రహం వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కారెంపూడి: ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమాన్ని కారెంపూడి మండల విద్యుత్తు సిబ్బంది శనివారం నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. లైన్‌మెన్‌లు పి.సిద్ధేశ్వరరావు, గౌరీ శంకర్, పరమేశ్వరరావు, జి.గోపాల్, హరికృష్ణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

నాదెండ్ల: గణపవరం గ్రామం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. శనివారం సుమారు 400 మందికి పైగా అయ్యప్ప మాల ధరించిన భక్తులు శబరిమలైకు పయనమయ్యారు. ముందుగా ఆలయాల వద్ద అయ్యప్పస్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఇరుముడులు ధరించి ప్రత్యేక వాహనాలు, రైళ్లలో శబరిమలకు బయలుదేరారు. గణపవరం కుప్పగంజి వాగుకు సమీపంలో ఉన్న లక్ష్మీగణపతి ఆలయంలో గురుస్వామి పి శ్రీనివాసరావు పీఠం ఆధ్వర్యంలో మాలాధారులు ఇరుముడులు ధరించారు.

పరిష్కరించకుంటే సమ్మె తప్పదు



చిలకలూరిపేట: మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మె తప్పదని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే నవంబర్ 3వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని శనివారం మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబును ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలసి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చెంచయ్య, అంజయ్య, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గురజాల అసెంబ్లీ నియోజకవర్గ

పలు విభాగాల అధ్యక్షుల నియామకం



నరసరావుపేట: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురజాల అసెంబ్లీ నియోజవర్గానికి చెందిన పలువురిని దిగువ పేర్కొన్న వివిధ హోదాల్లో నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

గురజాల అసెంబ్లీ నియోజకవర్గం పలు విభాగాల అధ్యక్షులు..

యూత్ వింగ్ : బొలినీడి సాంబయ్య, మహిళా విభాగం : గంగిరెడ్డి రామకోటమ్మ, రైతు విభాగం: గుర్రం గురవారెడ్డి, బీసీసెల్ : కొమెర వెంకటేశ్వర్లు, ఎస్‌టీ సెల్ : కావటి కిషోర్‌కుమార్, మైనార్టీసెల్ : షేక్ జైలాబ్దిన్, క్రిస్టియన్ మైనార్టీసెల్ : పరిమి బాబు, విద్యార్థి విభాగం : కాసిరెడ్డి సురేష్‌రెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ : కుసం నాగిరెడ్డి, వలంటీర్ల వింగ్ : అంచూరి తరుణ్‌రెడ్డి, వాణిజ్య విభాగం : కోడూరు సత్యనారాయణ వరప్రసాదు, వీవర్స్ వింగ్ : ఎర్నాల బాలకోటేశ్వరరావు, వైఎస్సార్‌యూటీసీ: పల్లెపు హనుమంత్, లీగల్ సెల్: చల్లా రామిరెడ్డి, సోషల్‌మీడియా వింగ్ : జక్కా సత్యం, ఐటీ వింగ్ : కూరపాటి వంశీకృష్ణ, దివ్యాంగుల విభాగం: వగ్రా శ్రీనివాసరెడ్డి, ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల వింగ్ : పండిటి మల్లారెడ్డి, ఆర్‌టీఐ వింగ్ : ముత్యం చెన్నారెడ్డి, బూత్ కమిటీ వింగ్ : కొమ్మినేని రవిశంకరరావు, పబ్లిసిటీ వింగ్ : ముంగా శ్రీనివాసరావు నియమితులయ్యారు.

దాచేపల్లి నగర పంచాయతీ ..

యూత్‌వింగ్ : నాగెండ్ల అనీల్‌కుమార్, రైతు విభాగం : బొమ్మిరెడ్డి నరసింహారావు, బీసీ సెల్ : తమ్మిశెట్టి రామకృష్ణ, ఎస్‌సీ సెల్ : ముంద్ర శ్రీనివాసరావు, ఎస్‌టీ సెల్ : జగన్నాధం కోటయ్య, మైనార్టీసెల్ : షేక్ సైదా, స్టూడెంట్ వింగ్ : వెచ్చల గోపి, క్రిస్టియన్‌మైనార్టీసెల్ : చల్లా డేవిడ్, సోషల్‌మీడియా వింగ్ : సయ్యద్ నాగూల్‌మీరా, వాణిజ్య విభాగం : కాకుమాను దుర్గా విజయనగేష్ నియమితులయ్యారు.

దాచేపల్లి మండలం..

యూత్ వింగ్ : జక్కా అశోక్, మహిళా విభాగం : క్రిష్ణంశెట్టి వరలక్ష్మి, రైతు విభాగం : కట్టా తిరుపతిరెడ్డి, బీసీ సెల్ : ఉలేరు హనుమంతరావు, ఎస్‌టీ సెల్ : భూక్యా నరసింహానాయక్, మైనా ర్టీసెల్ : షేక్ ఇమామ్‌వలి, స్టూడెంట్ వింగ్ : బొల్లా అమరనాథ్, సోషల్ మీడియా వింగ్ : షేక్ హుస్సేన్ నియమితులయ్యారు.

గురజాల నగర పంచాయతీ..

మహిళా విభాగం : షేక్ తెహరున్నీసా, బీసీ సెల్ : దేవెండ్ల వెంకటనారాయణ, ఎస్‌సీ సెల్ : కన్నెగంటి ఏసోబు, ఎస్‌టీ సెల్ : చౌటూరి వెంకటేశ్వర్లు, మైనార్టీసెల్ : షేక్ లతీఫ్, స్టూడెంట్ వింగ్ : కుక్కుమూడి క్రాంతి, క్రిస్టియన్ మైనార్టీసెల్ : డేగల సునీల్‌కుమార్, సోషల్‌మీడియా వింగ్ : మాదాసు అభిషంకర్, వాణిజ్య విభాగం : కనమర్లపూడి శ్రీనివాసరావు నియమితులయ్యారు.

గురజాల మండలం..

యూత్ వింగ్ : నవులూరి శివనాగేంద్రరెడ్డి, మహిళా విభాగం : చల్లా కమల, రైతు విభాగం : కేసరి బ్రహ్మానందరెడ్డి, బీసీసెల్ : బత్తుల ప్రసాదరావు, ఎస్‌సీ సెల్ : మాచర్ల బాబు, మైనార్టీసెల్ : ముత్యాలంపాటి హుస్సేన్, స్టూడెంట్ విభాగం : గోగిరెడ్డి సుబ్బారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీసెల్ : బత్తుల మరియదాసు, సోషల్‌మీడియా వింగ్ : దేవరశెట్టి మణిదీప్, వాణిజ్య విభాగం : సోమసాని వెంకటరెడ్డి నియమితులయ్యారు.

పిడుగురాళ్ల పట్టణం..

యూత్ వింగ్ : మందా సుధీర్, రైతు విభాగం : మాయల వెంకటరామిరెడ్డి, బీసీసెల్ : చింతల వెంకట జానకిరామయ్య, ఎస్‌సీ సెల్ : జడ సురేంద్ర, ఎస్‌టీ సెల్ : కంద్రకుంట కానయ్య, మైనార్టీసెల్ : షేక్ దరియావలి, స్టూడెంట్ వింగ్ : షేక్ యాసిన్, సోషల్‌మీడియా వింగ్ : తమ్మిశెట్టి దుర్గారావు, వాణిజ్య విభాగం : గోపవరపు హనుమంతరావు, బూత్ కమిటీ వింగ్ : ఇల్లూరి వెంకయ్య నియమితులయ్యారు.

మాచవరం మండలం..

యూత్ వింగ్ : ముండ్లపాటి చినరామాంజనేయులు, ఎస్‌సీ సెల్ : గారపాటి సింగరయ్య, సోషల్‌మీడియా వింగ్ : జక్కుల కొండలు, వాణిజ్య విభాగం : వంకాయల రమేష్ నియమితులయ్యారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

రెంటచింతలలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ర్యాలీ



రెంటచింతలలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావు

రెంటచింతల: నివాస పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన విషజ్వరాలు, అంటు వ్యాధుల బారిన పడకుండా ఉంటామని ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన రెంటచింతలలోని ప్రధాన రహదారిపై అధికారులు, విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించి, స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో ఆర్థికాభివృద్ధితో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలలో చైతన్యం తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నివాస పరిసరాలలో మురుగునీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. మురుగునీరు ఉన్నా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, వివిధ శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర..

మాచర్ల: రామకృష్ణ సేవా సమితి మాచర్ల ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి శనివారం తెలిపారు. మాచర్ల తహసీల్దార్ కార్యాలయంలోని పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ వద్ద కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలు, దేవాలయాలు, చర్చి, మసీదులు ఎక్కడ స్వచ్ఛత అవసరమో అక్కడ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.

కారెంపూడి: స్థానిక బ్రహ్మనాయుడు జెడ్పీ హైస్కూల్లో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మండల అధికారులు నిర్వహించారు. విద్యార్థులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఆరోగ్యవంతమైన జీవితానికి స్వచ్ఛమైన గాలి అవసరమని ప్రతి ఒక్కరం కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగస్వాములు అవుదామని వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి అందరం వాహన వినియోగాన్ని తగ్గిద్దామని పచ్చని చెట్లను పెంచుదామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డితో పాటు మండలస్థాయి అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురజాల చెత్త మా గ్రామానికి తరలించొద్దు

నగర పంచాయతీ కార్యాలయం వద్ద జంగమహేశ్వరపురం గ్రామస్తుల నిరసన



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

గురజాల: నగర పంచాయతీ పరిధిలోని వార్డుల్లో సేకరించిన చెత్తను తమ గ్రామానికి తరలించవద్దని జంగమహేశ్వరపురం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గురజాల నుంచి వీధుల్లో సేకరించిన చెత్తను అక్కడే డంపింగ్ యార్డులో వేయకుండా జంగమహేశ్వరపురానికి తీసుకువచ్చి డంపింగ్ యార్డులో వేస్తున్నారన్నారు. చెత్తకు నిప్పు పెట్టడంతో తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నామన్నారు. గురజాల నుంచి తరలించే చెత్తను మా గ్రామంలో వేయవద్దన్నారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందించారు.

సమస్యను పరిష్కరిస్తాం ..

దీనిపై నగర పంచాయతీ కమిషనర్ వైవీఎల్‌ఎస్ శివన్నారాయణ మాట్లాడుతూ సమస్యను త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామన్నారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. గురజాలలోని డంపింగ్ యార్డుకు చెత్తను తరలించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.